# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: సాయి కృష్ణ, సంపుటి : 01 సంచిక - 222 పేజీలు - 6 గురువారం 04 జూలై 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


## అన్ని హామీలు అమలుకు కట్టుబడి ఉన్నాం

### - ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై3:** ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గాంధీ భవన్ లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ధర్మబద్ధంగా ప్రతి పైసాను ఖర్చుపెట్టాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు. రైతు భరోసాపై విధి విధానాలు రూపొందిస్తున్నాం.. అందరి అభిప్రాయాలు తీసుకుంటాం. సంపద సృష్టిస్తాం.. ప్రజలకు పంచుతాం" అని భట్టి అన్నారు. రుణమాఫీపై బీఆర్ఎస్ డ్రామాలాడుతోందని భట్టి మండిపడ్డారు. త్వరలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని, అసెంబ్లీ సమావేశాల్లో రైతు భరోసా ప్రకటన చేస్తామని తెలిపారు. రూ.లక్ష రుణమాఫీ చేస్తామని ఐదేళ్లు కాలయాపన చేసిన భారాస నేతలు మమ్మల్ని రుణమాఫీ ఎప్పుడు చేస్తారని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు.రైతు భరోసాపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీలో మా సొంత నిర్ణయాలు ఉండవు. అన్ని జిల్లాల్లో ప్రజలందరితో చర్చించిన తర్వాత ఓ నివేదిక తయారు చేస్తాం. దానిపై అసెంబ్లీలో చర్చ పెట్టిన తర్వాత విధివిధానాల ఖరారు ఉంటుంది. సంపద సృష్టించి ప్రజలకు పంచాలన్నదే మా ఆలోచన. రైతులు, పన్ను చెల్లింపుదారులు, మీడియా మిత్రులతో మాట్లాడి దీనిపై నిర్ణయం తీసుకుంటాం" అని భట్టి తెలిపారు.ఏడు మండలాల కోసం బీఆర్ఎస్ దీక్ష చేయాలని డిమాండ్ చేశారు.. ఏడు మండలాలు పోవడానికి కారణం బీఆర్ఎస్, బీజేపీనే అంటూ ఆరోపించారు. పదేండ్ల పెండింగ్ సమస్యలను ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చిస్తారని వెల్లడించారు. . విభజన చట్టంలో ఏడు మండలాల ప్రస్తావన లేదని, . బీజేపీ అధికారంలోకి వచ్చాక ఆర్డినెన్స్‌తో ఏడు మండలాలను ఏపీలో కలిపారన్నారు. ఏడు మండలాల కోసం పోరాటం చేస్తానని అసెంబ్లీలో చెప్పిన కేసీఆర్ ఏమయ్యారంటూ భట్టి ప్రశ్నించారు."క్యాబినెట్ విస్తరణ పూర్తిగా

వివరాలు 2లో

## టీపీసీసీ అధ్యక్షుడి నియామకం తాత్కాలికంగా వాయిదా



**తొలి అక్షరం/దిల్లీ,జూలై3:** తెలంగాణ నూతన పీసీసీ అధ్యక్షుడి నియామకం తాత్కాలికంగా వాయిదా పడింది. కాంగ్రెస్ నేతల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోడంతో ఎంపిక ప్రక్రియను ఏఐసీసీ వాయిదా వేసినట్టు తెలుస్తోంది.ఈ విషయమై వారం రోజుల్లో మరోసారి చర్చించాలని పార్టీ పెద్దలు నిర్ణయించారు. కాంగ్రెస్ అగ్రనేతల పరస్పర అంగీకారం అనంతరం పీసీసీ అధ్యక్షుడిని నియమించే అవకాశం ఉన్నట్లు సమాచారం.పీసీసీ పదవి కోసం ఎమ్మెల్సీ మహేశ్ కుమార్‌గౌడ్, మాజీ ఎంపీ మధుయాస్కీ గౌడ్, ఎంపీలు బలరాంనాయక్, సురేశ్ షెట్కర్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్‌లు తీవ్రంగా ప్రయత్ని స్తున్న ట్లు సమాచారం. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్, సీతక్కలు సైతం అధ్యక్ష పదవిని అడుగుతున్నట్లు ప్రచా రం జరుగుతోంది. పీసీసీ అధ్యక్షుడి నియామకం తర్వాతే మం త్రివర్గ విస్తరణ ఉండొచ్చని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

## హామీల అమలుపై కాంగ్రెస్ నేతల కాలయాపన : ఎంపి రఘునందన్ రావు



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై3:** ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా మాట్లాడారని, ఇప్పుడు దాటవేత ధోరణి అవలంబిస్తున్నారని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు. హామీల అమలుపై కాంగ్రెస్ నేతలు కాలయాపన చేస్తున్నారని, మండిపడ్డారు. అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్నా హామీలను అమలు చేయడంలేదని ధ్వజమెత్తారు. బుధవారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెప్పారని గుర్తు చేశారు. డిసెంబర్ 9వ తేదీనే రుణమాఫీ చేస్తామని ఆరోజు చెప్పారని, కానీ అది పోయిందన్నారు. ఆ తర్వాత ఆగస్టు 15 అన్నారని, ఇప్పుడేమో కమిటీ వేసి ఎవరికి ఇవ్వాలో, ఎవరికి ఇవ్వకూడదో పరిశీలిస్తామని చెబుతున్నారని మండిపడ్డారు.భూమి ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలన్నారు. అధికారం కోసం

వివరాలు 2లో




## బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవితకు మరోసారి షాక్

## సమాచారం ఇవ్వండి.. రూ. 2 లక్షలు పొందండి..




**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై3:** తెలంగాణలో డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యంగా రేవంత్ సర్కార్ గంజాయి విక్రయాలకు అడ్డుకట్ట వేసింది. డ్రగ్స్, గంజాయి వినియోగం, అక్రమ రవాణాను నిఘా పెట్టింది. ఇందులో భాగంగా తెలంగాణ నార్కోటిక్స్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకుంది. గంజాయి సాగు, స్మగ్లింగ్‌పై సమాచారం ఇచ్చిన వారికి నగదు బహుమతిని ప్రకటించింది. గంజాయిపై సమాచారం అందించిన వారికి రూ.2 లక్షల నగదు బహుమతి ఇస్తామని ప్రకటించింది.రాష్ట్రంలో ఎక్కడైనా గంజాయి వినియోగం, అక్రమ రవాణా జరిగినట్లు సమాచారం అందితే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధికారులు విజ్ఞప్తి చేశారు. 871267111 కాల్ లేదా tsnabho-hyd@tspolice.gov.inలో ఇ-మెయిల్ చేయాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. 100 కిలోల కంటే ఎక్కువ గంజాయి గురించి సమాచారం అందించిన వారికి రెండు లక్షల రూపాయల నగదు బహుమతి ఇస్తామని చెప్పారు.

## మద్యం పాలసీ కేసు.. కేజ్రీవాల్ కస్టడీని 12 వరకు పొడిగించిన కోర్టు..

**తొలి అక్షరం/దిల్లీ,జూలై3:** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కష్టాలు కొనసాగుతున్నాయి. మద్యం పాలసీ కేసులో సీఎం కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 12 వరకు పొడిగించింది. కేజ్రీవాల్‌ను ఈడీ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కోర్టులో హాజరుపరిచింది. ఇంతకుముందు ఈడీ జూన్ 29న సీబీఐ కోర్టు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచిన విషయం తెలిసిందే. విచారణ అనంతరం ప్రత్యేక సీబీఐ కోర్టు 14 రోజుల జ్యూడీషియల్ కస్టడీకి ఇచ్చింది. మద్యం పాలసీ కేసులో గత నెల 26న సీబీఐ అరెస్టు చేసిన విషయం విధితమే. ఆ తర్వాత మూడురోజులు సీబీఐ కస్టడీకి తీసుకోగా.. రిమాండ్ గడువు ముగియగా 29న కోర్టులో హాజరుపరిచింది. దీంతో కోర్టు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన మనీలాండరింగ్ కేసుకు సంబంధించి జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న ఆప్ కన్వీనర్‌కు జూన్ 20న ట్రయల్ కోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. అయితే, ట్రయల్ కోర్టు ఆదేశాలపై హైకోర్టు మధ్యంతర స్టే విధించింది. ఆ తర్వాత స్టేపై సవాల్ చేయగా.. హైకోర్టు పిటిషన్‌ను తిరస్కరించింది. ఇదిలా ఉండగా.. మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌ను మార్చి 21న ఈడీ అరెస్టు చేసింది. అప్పటి నుంచి ఆయన తిహార్ జైలులో ఉంటున్నారు.





## కౌశిక్ రెడ్డి, కోవ లక్ష్మిలపై కేసు నమోదు చేయడంపై కెటిఆర్ ఆగ్రహం...

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై3:** బిఆర్ఎస్ ఎంఎల్ఎలు కౌశిక్ రెడ్డి, కోవ లక్ష్మీలపై కేసు నమోదు చేయటాన్ని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలను బెదిరించే ఉద్దేశంతోనే ఇలాంటి అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. ప్రజా పాలనంటే ప్రశ్నించే ప్రజాప్రతినిధులపై అక్రమ కేసులు పెట్టటమేనా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. బిఆర్ఎస్ కార్యకర్తలు, ప్రశ్నించే మీడియా, ప్రజాప్రతినిధులపై ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని కెటిఆర్ విమర్శించారు. ఇందిరమ్మ పాలన, ప్రజాపాలన అంటే ఇదేనా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇలాంటి ఎన్ని బెదిరింపులకు పాల్పడిన సరే బిఆర్ఎస్ ప్రజా గొంతుకగా ఉంటుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అక్రమ కేసులను చట్టపరంగా ఎదుర్కొంటామన్నారు. ఇప్పటికైనా ప్రతీకార చర్యలు మాని ప్రజలకు మేలు చేసే పనులు చేయాలని సూచించారు.

### ప్రజా సమస్యలపై ప్రశ్నించడమే కౌశిక్ రెడ్డి చేసిన నేరమా..? : కెటిఆర్

ప్రజా సమస్యలను జెడ్‌పి సమావేశం దృష్టికి తీసుకురావటమే కౌశిక్ రెడ్డి చేసిన నేరమా..? అని కెటిఆర్ ప్రశ్నించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలతో పాటు తరగతి గదులలో పారిశుద్ధ్య నిర్వహణ, వసతుల కల్పన పైన మండల విద్యాధికారితో ఎంఎల్‌ఎ సమావేశం నిర్వహించటం తప్పా అని ప్రశ్నించారు. ఈ సమావేశానికి ఎందుకు హాజరయ్యారు అంటూ మండల విద్యాధికారులకు డిఇఒ అక్రమంగా నోటీసులు ఇవ్వటమేమిటి అని అడిగారు. ప్రభుత్వాధికారి అయిన డిఇఒ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలాగ వ్యవహారిస్తున్నారని కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇదే అంశాన్ని జెడ్‌పి సమావేశంలో లేవనెత్తినట్లు కెటిఆర్ తెలిపారు. స్థానిక ఎంఎల్‌ఎగా తనకున్న అధికారాల మేరకు సమావేశం నిర్వహించటానికి కూడా కౌశిక్ రెడ్డికి హక్కు లేదా అని ప్రశ్నించారు.దళిత బంధు చెక్కుల పంపిణీతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో కెసిఆర్ కిట్టు, న్యూట్రిషన్ కిట్టు ఇవ్వడంతోపాటు మహిళల కోసం అదనంగా ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్‌ను నియమించాలని తమ పార్టీ ఎంఎల్‌ఎ పాడి కౌశిక్ అడిగారని, ఇది కూడా నేరమేనా..? అని కెటిఆర్ నిలదీశారు. అలాగే బిఆర్ఎస్ ఎంఎల్‌ఎ కోవా లక్ష్మీపైన ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో అక్రమ కేసు నమోదు చేయడాన్ని కెటిఆర్ ఖండించారు. స్థానిక ఎంఎల్‌ఎకు సరైన గౌరవం, ప్రోటోకాల్ ఇవ్వకుండా అడ్డగోలుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల వైఖరికి నిరసన తెలిపినందుకు పోలీసులు, ఎంఎల్‌ఎపైనే ఏకపక్షంగా కేసు నమోదు చేయడం అక్రమం అని పేర్కొన్నారు. పోటీ నిరసన కార్యక్రమాలు చేపట్టిన కాంగ్రెస్ నాయకులపై ఫిర్యాదు చేసినా, ఇప్పటివరకు కేసు నమోదు చేయలేదని మండిపడ్డారు.


## డాక్టర్ రమేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**- ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు పింగళి వెంకటేశ్వరరావు**





తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సంజయ్ సైదులు), జూలై3: ప్రముఖ వైద్యులు డాక్టర్ రమేష్ కి ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు పింగళి వెంకటేశ్వర రావు వారి మిత్ర బృందం జన్మదిన శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ సంద్భంగా పీవీ రావు మాట్లాడుతూ.. ఆనందానికి మించిన ఆస్తి లేదు సంతోషానికి మించిన సంపద లేదు. డాక్టర్ రమేష్ ఎప్పటికీ సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ..ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తూనానని అన్నారు. రమేష్ నిండు నూరేళ్లు కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని కోరుకుంటు మరొక్కసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు డాక్టర్ రమేష్ కి తెలియజేశారు.




## కాంగ్రెస్‌లో చేరిన కేకే..

తొలి అక్షరం/హైదరాబాద్,జూలై3: బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. గులాబీ అధినేత కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా పేరున్న సీనియర్ రాజకీయ నేత, రాజ్యసభ ఎంపీ కే కేశవరావు (కేకే) కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఢిల్లీలోని ఏఐసీసీ చీఫ్ ఖర్గే నివాసంలో ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్, సీఎం రేవంత్, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ సమక్షంలో కేకే లాంఛనంగా కాంగ్రెస్‌లో జాయిన్ అయ్యారు. కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో కేకే తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. అంతకుముందు కేకే సీఎం రేవంత్ రెడ్డితో కలిసి ఢిల్లీకి వెళ్లారు.ఏఐసీసీ అగ్రనేతలతో చర్చించారు. అనంతరం ఖర్గే నివాసానికి చేరు కుని ఆయన సమక్షంలో హస్తం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాగా, బీఆర్ఎస్‌లో కీలక నేతగా ఉన్న కేకే అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ ఓటమితో గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పిన విషయం తెలిసిందే.

## అన్ని హామీలు అమలుకు కట్టుబడి ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి)

అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుంది. పీసీసీ నూతన చీఫ్ విషయంలో కసరత్తు కొనసాగుతుంది. త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం. పదిహేనేండ్లు మేమే అధికారంలో ఉంటామని చెపుతున్న కేసీఆర్‌వి కల్లిబొల్లి కబుర్లే. రైతు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం.. పుట్టింది బతకడానికి.. చావడానికి కాదు. ఆత్మహత్య వెనుక ఎవరున్నారనే దర్యాప్తు కొనసాగుతోంది. ఆత్మహత్య వెనక ఎవరున్నా విడిచిపెట్టేది లేదు" అని భట్టి విక్రమార్క అన్నారు.

## హామీల అమలుపై కాంగ్రెస్ నేతల కాలయాపన :ఎంపి రఘునందన్ రావు

(మొదటి పేజీ తరువాయి)

మోసపూరిత హామీలు ఇచ్చారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ నేతలకు మేనిఫెస్టో మీద కూడా గౌరవం లేదని, అభయహస్తం మేనిఫెస్టోలో వరి ధాన్యానికి రూ.2683 రూపాయల మద్దతు ధర ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. రైతుల కష్టాలు పట్టించుకోకుండా కాంగ్రెస్ నాయకులు టైంపాస్ చేస్తున్నారని, రేవంత్‌రెడ్డి అడుగులు తడబడుతున్నాయని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యేనాటికి మరో 15 మంది ఎమ్మెల్యేలను కాపాడుకోలేని పరిస్థితిలో భారత రాష్ట్ర సమితి ఉందన్నారు. ఐదు రోజులు ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజకీయాలు తప్ప అభివృద్ధి కోసం ఆలోచించడంలేదని రఘునందనరావు వ్యాఖ్యానించారు.

# బీఆర్ఎస్ ప్రస్థానంలో ప్రతి అడుగులో విజయగాథలే.. : కేసీఆర్

తొలి అక్షరం/ఎర్రవల్లి,జూలై3: రెండున్నర దశాబ్దాల బీఆర్ఎస్ ప్రస్థానంలో ప్రతి అడుగులో అద్భుతమైన విజయగాథలే తప్ప అపజయగాథలు లేవని.. తెలంగాణ సాధన కోసం బయలుదేరిన నాటి వ్యతిరేక పరిస్థితులనే తట్టుకుని నిలబడ్డ పార్టీకి నేటి పరిస్థితులు ఒక లెక్కే ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. ఎలాంటి ఆటంకాలనైనా అలవోకగా దాటుకుంటూ ప్రజాదరణను మరింతగా పొందుకుంటూ ముందడుగు వేస్తుందని స్పష్టం చేశారు. ఎర్రవల్లి నివాసంలో బుధవారం తనను కలిసేందుకు మహబూబాబాద్, మేడ్చల్, నల్గొండ జిల్లాల నుండి వచ్చిన కార్యకర్తలు నాయకులతో కేసీఆర్ సమావేశమయ్యారు. తెలంగాణ అస్థిత్వమే ప్రమాదంలో పడిన దిక్కుమొక్కు లేని చివరిదశ ఉద్యమకాలం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన, అటునుంచి పదేండ్ల ప్రగతి పాలన దాకా తాను ఎదుర్కున్న కష్టాలను కేసీఆర్ ఈ సందర్భంగా కార్యకర్తలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు తెలంగాణను అష్ట దిగ్భందనం చేసిన సమైక్యవాద శక్తులు, వారి మీడియాతో సహా సమస్త రంగాలు.. వాళ్లు రాసిందే రాత గీసిందే గీతగా నడిచేదని గుర్తుచేశారు. అత్యంత శక్తివంతమైన ఆంధ్రా వ్యవస్థలను తట్టుకుంటూ, తెలంగాణ వ్యతిరేకతకు, సమైక్యవాదానికి సింబాలిక్‌గా ఉన్న నాటి పాలకుడు చంద్రబాబు నాయుడును ఎదిరించి నిలవడం అంటే ఆషామాషీ వ్యవహారం కాదన్నారు. అలాంటి సమైక్యవాద కుటిల వ్యవస్థలనే బద్దలుకొట్టి తెలంగాణను సాధించి.. కలబడి నిలబడిన తెలంగాణ సమాజం, భవిష్యత్తులో ఎలాంటి ప్రతిబంధక పరిస్థితులనైనా అధిగమిస్తుందని భరోసా వ్యక్తం చేశారు. గెలుపు ఓటములకు అతీతంగా తెలంగాణ సమాజం మనకు ఎల్లవేళలా అండగా ఉందని, భవిష్యత్తులోనూ ఉంటుందని కార్యకర్తల జై తెలంగాణ నినాదాల నడుమ కేసీఆర్ ప్రకటించారు. శత్రువుల ప్రత్యర్థుల కుటిల యత్నాలను అధిగమిస్తూ అప్రతిహతంగా కొనసాగుతున్న బీఆర్ఎస్ విజయ ప్రస్థానంలో నిన్నటి ఓటమితో దిష్టి తీసినట్టయిందని, తిరిగి పునరుత్తేజంతో మరింతగా ప్రజాదరణను కూడగట్టాలని





పిలుపునిచ్చారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇచ్చిన అలవిగాని హామీలు అమలు చేయడం చేతగాక పలురకాల జిమ్మిక్కులతో ప్రజలను పక్కదారి పట్టిస్తూ పబ్బం గడుపుకుంటున్నదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ నైజం మరోసారి అర్థమైన ప్రజలు, ఓటేసి పొరపాటు చేశామని నాలుక కరుసుకుంటున్నారని కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణలో మున్నెన్నడూ లేనివిధంగా ప్రశాంతమైన పాలన ద్వారా పదేండ్లపాటు సంక్షేమం అభివృద్ధిని అందిస్తూ అన్ని తీర్లా అండగా నిలబడ్డ బీఆర్ఎస్ పార్టీని తిరిగి తెలంగాణ సమాజం కోరుకుంటున్నదని కేసీఆర్ తెలిపారు. కేసీఆర్ మీద ద్వేషంతో, అసంబద్ధ ప్రకటనలతో ప్రజా ఆకాంక్షలకు విరుద్ధంగా నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలు తిరుగబడే రోజులు త్వరలోనే రానున్నాయని స్పష్టం చేశారు. తన చేష్టలతో తానే ప్రజలచేత ఛీ కొట్టించుకోవడమే 50 ఏండ్ల కాంగ్రెస్ వైఖరి అనీ, ఈ నేపథ్యంలో ప్రజలు అనతికాలంలోనే కాంగ్రెస్ పాలనపై విరక్తి చెందారనే విషయం క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నదని సోదాహరణలతో కేసీఆర్ వివరించారు. 'మరికొద్ది రోజుల్లోనే టార్చ్‌లైట్ పట్టుకొని జనం దోలాడుకుంటా బీఆర్ఎస్ పార్టీకోసం వస్తారని' కేసీఆర్ ఆశాభావం వ్యక్తం చేస్తూ, అప్పుడిదాక ఓపికతో ప్రజా సమస్యల పైన పోరాడుతూ వారికి అందుబాటులో ఉండాలని కార్యకర్తలకు అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, తక్కెళ్ల పల్లి రవీందర్ రావు, కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్, కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, జీవన్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి, గొంగిడి సునీతా రెడ్డి, నలమోతు భాస్కర్ రావు, రమావత్ రవీంద్ర కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, నోముల భగత్, బూడిద భిక్షమయ్య గౌడ్, కంచర్ల కృష్ణారెడ్డి, తిప్పన విజయసింహా రెడ్డి, ఒంటెద్దు నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎంఎల్సీ కల్వకుంట్ల కవితకు మరోసారి షాక్

తొలి అక్షరం/హైదరాబాద్,జూలై3: ఢిల్లీ మద్యం కేసులో బిఆర్ఎస్ ఎంఎల్సి కల్వకుంట్ల కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు మరోసారి పొడిగించింది. కవిత, మనీశ్ సిసోదియా కస్టడీని జులై 25 వరకు పొడిగిస్తూ కోర్టు ఉత్తర్వులు వెలువరించింది. ఇడి కేసులో కవిత, సిసోడియా జ్యుడీషియల్ కస్టడీ బుధవారంతో ముగిసిన నేపథ్యంలో వీరిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు కోర్టు ముందు హాజరు పర్చారు. ఈ కేసు విచారణను రౌస్ అవెన్యూ కోర్టు జులై 25కు వాయిదా వేస్తూ అప్పటి వరకు వారి కస్టడీని పొడిగించింది. మద్యం విధానానికి సంబంధించి మనీ లాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ ఢిల్లీ తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న ఎంఎల్సి కవిత బెయిల్ కోరుతూ ఢిల్లీ హైకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లను దాఖలు చేసిన విషయం విదితమే. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన ధర్మాసనం వాటిని తిరస్కరించింది. కవితను ఈ కేసులో ఇరికించేందుకే ఆరోపణలు



చేస్తున్నారని కవిత తరఫు న్యాయవాది వాదించగా, ఆమే మద్యం కేసులో కీలక సూత్రధారి, పాత్రధారి అని ఇడి, సిబిఐ తరఫు న్యాయవాది వాదించారు.వీరిరువురి వాదనలు విన్న న్యాయస్థానం కవిత రెండు పిటిషన్లను కొట్టివేస్తూ బెయిల్‌ను తిరస్కరిం చింది. మరోవైపు బుధవారం జ్యుడీషియల్ కస్టడీ ముగియడంతో జులై 25వ తేదీ వరకు రౌస్ అవెన్యూ కోర్టు కస్టడీ పొడిగించింది. ఈ ఏడాది మార్చి 15న మద్యం కుంభకోణం కేసులో ప్రమేయం ఉందన్న ఆరోపణలతో బిఆర్ఎస్ ఎంఎల్సి కవితను ఇడి అధికారులు అరెస్టు చేశారు. అనం తరం ఆమెను ఢిల్లీకి తరలించి కోర్టులో హాజరుపరిచిన విషయం తెలిసిందే. అయితే అప్పుడు ఆమెకు వారం రోజులు ఇడి కస్టడీకి ఇస్తూ రౌస్ అవెన్యూ కోర్టు తెలిపిన విషయం విధితమే. అనంతరం జ్యుడీషియల్ కస్టడీకి తరలించి ఏప్రిల్ నెలలో రెండు రోజుల పాటు సిబిఐ విచారణకు ఆమెను కస్టడీలోకి తీసుకుంది. ప్రశ్నల అనంతరం ఆమెను అరెస్టు చేశారు. తర్వాత ఆమెను కోర్టులో హాజరు పరచగా 14 రోజుల రిమాండ్ విధిస్తూ ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. అప్పటి నుంచి ఆమె తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉంటుండగా, పలుమార్లు కస్టడీ పొడిగిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆమెను కలిసేందుకు బిఆర్ఎస్ శ్రేణులు తీహార్‌కు వెళ్లి వస్తున్నారు.

# సర్కార్ పై రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగుల ధర్నా

తొలి అక్షరం/హైదరాబాద్,జూలై3: కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ వాటా రూ. 300 లను రూ. 3000 లకు, రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ రూ. 6000 లకు పెంచాలని, అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి ) డిమాండ్ చేసింది. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక పిలుపు మేరకు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగులు దర్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్, హైదరాబాద్ సౌత్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు పి శశికల హైదరాబాద్‌లో జరిగిన ధర్నాలో మాట్లాడుతు 2011 నుండి కేంద్ర ప్రభుత్వం వాటా పెన్షన్లలో కేవలం రూ. 300 మాత్రమే ఉందని ధరల పెరుగుదలకు అనుగుణంగా పెన్షన్ వాటా రూ. 3 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ రూ. 6 వేలకు పెంచి వెంటనే అమలు చేయాలని కోరారు. 2024 జనవరి నుండే పెరిగిన పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి 7నెలలు గడుస్తోందన్నారు.పెన్షన్స్ పెంపు కోసం 44,49,767 మంది లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారన్నారు. కొత్త దరఖాస్తు చేసిన 24.84 లక్షల మందికి ఇప్పటికి పెన్షన్ మంజూరు కాలేదని తెలిపారు. 2014లో రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్స్ మంజూరుకు ఆదాయ పరిమితి విధిస్తూ జారీ చేసిన జిఓ 17ను వెంటనే రద్దు చేయాలని, .2015 కంటే ముందు సదరం సర్టిఫికెట్ పొందిన వారు ఆన్‌లైన్‌లో ప్రింట్ తీసుకునే అవకాశం కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల గుర్తింపు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని,ప్రతి నెల 5వ తేదీలోపు పెన్షన్స్ పంపిణి చేసే విదంగా చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న మహిళా శక్తి క్యాంటిన్లలో వికలాంగులకు 5శాతం కేటాయించే విదంగా చర్యలు తీసుకోవాలని, తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలవేన్స్ కోసం లబ్ధిదారుల గుర్తింపు పక్రియను వెంటనే



పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సౌత్ జిల్లా అధ్యక్షులు జగదీష్, కార్యదర్శి నాగమణి, హైదరాబాద్ జిల్లా నాయకులు రాజు, సంజీవ, నర్సింగ్, కుమార్, మమత, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవికి విరమణ ఉంటుంది.. ప్రజాసేవకు విరమణ ఉండదు : ఎమ్మెల్యే హరీశ్‌రావు

తొలి అక్షరం/మెదక్ :జూలై3: ప్రజా జీవితంలో పదవికి విరమణ ఉంటుంది.. కానీ ప్రజాసేవకు విరమణ ఉండదు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. నాయకుడు అనే వాడు నిత్యం ప్రజల్లోనే ఉండాలని ఆయన సూచించారు. దుబ్బాక నియోజకవర్గం పరిధిలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీపీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు.ఆయా మండలాలు, గ్రామాల అభివృద్ధికి ఐదేండ్ల పాటు కష్టపడి పని చేసిన మీరంతా పదవీ విరమణ పొందుతున్న సందర్భంలో మిమ్మల్ని కొత్త ప్రభాకర్ రెడ్డి సన్మానించడం గొప్ప విషయం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ మంచి మెజార్టీ తీసుకొచ్చినందుకు దుబ్బాక ప్రజలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ప్రభాకర్ గెలుపునకు అద్భుతంగా కృషి చేశారు. పదవికి విరమణ ఉంటుంది. కానీ ప్రజా సేవకు విరమణ ఉండదు. రేపట్నుంచి మాకేం సంబంధం లేదు అనుకోకండి. మీరు తప్పకుండా మండలాలు, గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని హరీశ్‌రావు కోరారు.మీలో చాలా మంది సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కో ఆపరేటివ్ చైర్మన్లు అవుతారు. మీ సేవలను పార్టీ ఉపయోగించుకుంటుంది. సముచితమైన స్థానం కల్పిస్తాం. రాజకీయాల్లో గెలుపోటములు ఉంటాయి. ఓటమి తర్వాత తప్పకుండా గెలుపు వస్తది. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. తప్పకుండా మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తది అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై3:** నర్సింహులపేట మండల కేంద్రంలో అన్ని గ్రామాలలో గీతా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్ నాయక్ కు వినతి పత్రం అందజేశారు.బుధవారం మండల కేంద్రంలోని ఎంపీటీసీల సన్మాన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు గౌడ సంఘం నాయకులు కలిసి తమ సమస్యలను చెప్పుకున్నారు.గీత కార్మిక సంఘం మండల నాయకులు గుండ గాని వెంకన్న గౌడ్,చిర్ర సతీష్ గౌడ్ మాట్లాడుతూ..అనేక సంవత్సరాలు నుండి గీత కార్మికులు సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు.తాటి చెట్టు పైనుండి పడి చనిపోయిన వారికి తక్షణమే ఎలాంటి షరతులు లేకుండా ఐదు లక్షల రూపయల ఎక్స్రేషియా చెల్లించాలని,వన మహోత్సవ కార్యక్రమంలో గ్రామాలలో తాటి ఈతవనాలు నాటాలని,ప్రతి గ్రామ సొసైటీకి ఐదు ఎకరాల స్థలంలో తాటి ఈతవనాలు నాటి కల్లు కాంపౌండ్లు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు.గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలు పంపిణీ చేయాలని ఎక్సైజ్ శాఖకు సంబంధించిన ఎలాంటి బకాయిలు ఉన్న తక్షణమే వాటిని పూర్తి మాఫీ చేయాలని వారు వినతిపత్రంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

**- అధ్యక్షులు సురేష్**



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై3:** ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక కోవడం జరిగింది అధ్యక్షులుగా బొమ్మగాని సురేష్. ఉపాధ్యక్షులు వెన్నం రాజు,కార్యదర్శిగా మొగలగాని మధు,కోశాధికారిగా రేఖ కిషోర్,సహాయ కార్యదర్శి ముత్యాల సంతోష్,గౌరవ అధ్యక్షులు కొండబత్తిని రమేష్,గౌరవ సలహాదారులు సమ్మెట రమేష్,బత్తుల రమేష్,అంకం రామకృష్ణ,ఎండి అంజత్,ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. నూతన అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆటో యూనియన్ కు పలు సమస్యలను పరిష్క రించాలని ఆటో యూనియన్లకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వం రెండు లక్షలు ఇవ్వాలని ఆయన అన్నారు.ప్రభుత్వం స్పందించి మా ఆటో యూనియన్ అందరినీ ఆదుకోవాలని ఆయన అన్నారు.

# నీట్ పరీక్షలను నిష్పక్షపాతంగా నిర్వహించాలి

**- ఈ నెల 4న విద్యాసంస్థల బంద్కు పిలుపు**

**- బందును విజయవంతం చేయాలి**

**తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై3:**నిట్ పరీక్షలను నిష్పక్షపాతంగా నిర్వహించాలని మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం పలు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నిట్ పరీక్షలో కేంద్ర ప్రభుత్వ నిర్వాణ వైఫల్యం కారణంగా, నీట్ స్కాం పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వివిధ విద్యార్థి సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం పలు విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్యు, విజ్ఎస్, ఏఐపీఎస్యు, పివైసి, డివైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, పి వై ఎల్, వైజేఎస్ పలు విద్యార్థి సంఘాలు ఐక్యంగా జులై 4న నిర్వహించే బంద్ ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల చరణ్ గౌడ్ మాట్లాడారు. బంద్ కి జిల్లాల్లోని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు విద్యార్థి సంఘాల నాయకులు బల్లెం చంటి, నర్సింహులపేట మండల అధ్యక్షుడు ఆవుల దిలీప్ కుమార్,పట్ల మధు,వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశ వ్యాప్త విద్యాసంస్థల బందుకు పిలుపు

**- అసమర్థ నీట్‌ను రద్దు చెయ్యాలి - ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు స్వచ్ఛందంగా పాల్గొనాలి**

**- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వినోద్ కుమార్**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)జూలై3:**ఇటీవల నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలి పాఠశాలల మూసివేతను ఆపాలి విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బానోత్ వినోద్ కుమార్ మండలంలో ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ..ఇటీవల నెట్,నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం,తగిన నష్టపరి హారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం నిర్వ హిస్తున్న పరీక్షల నిర్వహణకురాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని అన్నారు.పిహెచ్డి అడ్మిషన్ల కోసం ఇటీ వల ఆమోదించిన తప్పనిసరి నెట్టు స్టోరీ విధానాన్ని వెనక్కి



తీసుకోవాలన్నారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఆపాలి పేర్కొన్నారు.సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘ నేతలపై అక్రమ కేసులు నిర్బంధాలు ఆపాలనీ ఎస్ఎఫ్ఐ సెంట్రల్ కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# మత్తు పంజా నుంచి యువతను రక్షించాలని ఎస్సైకి వినతి




**తొలి అక్షరం/చెన్నారావుపేట,జూలై3:** ఉప్పరపల్లి కలామ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెన్నారావుపేట ఎస్సై గూడ అరుణ్ కుమార్ కి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా కలామ్స్ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ.. గ్రామంలో యువత మద్యానికి గంజాయి మత్తుకు అలవాటు పడుతున్నారని నిండా 18 ఏళ్లు లేని పిల్లలు కూడా ఈ విష కోరలలో చిక్కుకున్నారని ప్రభుత్వ బడులలో,చెరువు కట్టలపై,హాస్టల్ ప్రాంగణంలో ఇలా ఎక్కడపడితే అక్కడ తాగి సీసాలు విచ్చలవిడిగాపగలగొడుతున్నారని తెలియజేశారు.అంతేకా కుండా గ్రామాలలో పెట్రోలింగ్ చేయాలని అవగాహన కార్యక్రమాన్ని గ్రామంలో ఏర్పాటు చేయాలని వారు కోరారు.ఈ సందర్భంగా ఎస్సై గూడ అరుణ్ కుమార్ మాట్లాడు తూ..గ్రామాలలో పెట్రోలింగ్ చేస్తా మనిబహిరంగ ప్రదేశాల్లో మద్య పాన అసాంఘిక కార్యక్రమాలు చేపట్టే వారిపైచట్టరీ చర్యలుతీసు కుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎండి భాష మియా,కార్య దర్శి పరికి మధుకర్,ఉపాధ్యక్షులు పోగులఅశోక్,సహాకారదర్శి కుక్కల సతీష్,కోశాధికారి హనుమండ్ల రాజేందర్,కత్తి రవి,కుక్కల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ, ఎంపీటీసీలకు ఆత్మీయ వీడ్కోలు

**- అందరి సహకారంతోనే ముందుకెళ్ళాను**

**- పాపన్నపేట ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి**



**తొలి అక్షరం/పాపన్నపేట,జూలై3:** ఐదేళ్లపాటు పదవిలో కొనసాగిన ఎంపీపీ, ఎంపీటీసీల పదవి కాలం పూర్తవడంతో పాపన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది. ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి, మండల ప్రాదేశిక సభ్యులు వారి వారి అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... మండల పరిషత్ అధ్యక్షురాలిగా ఐదేళ్లపాటు విజయవంతంగా పూర్తి చేశానని, మండల ప్రజలందరి సహకారంతో శక్తి మేర మండల అభివృద్ధికి కృషి చేశానన్నారు. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం కావడంతో నాన్న, మామయ్యల స్ఫూర్తి, భర్త ప్రోత్సాహం, మండల ప్రజలందరి సహకారంతో మండలానికి సేవ చేసే అదృష్టం కలిగిందని, సరిగ్గా ఐదేళ్ల క్రితం తన ఎంపీపీ ఎన్నికకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డికి, ఎంపీటీసీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపీటీసీ సభ్యులు ఎంపీపీని శాలువాతో సన్మానించగా, ఎంపీపీ చందన రెడ్డి ఎంపీటీసీలను సత్కరించారు. అంతకుముందు ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి నూతనంగా నిర్మించిన ఎంపీపీ ఛాంబర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, తహశీల్దారు లక్ష్మణ్ బాబు, ఎంఈఓ నీలకంఠం, కార్యాలయ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కలాం ఫౌండేషన్ సభ్యులతో కలసి పాఠశాల సందర్శించిన కలెక్టర్



**తొలి అక్షరం/ చెన్నారావుపేట, జూలై3:** చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఉప్పరపల్లి గ్రామ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు ఎండి భాషమియా, కార్యదర్శి పరికి మధుకర్,సంఘ సభ్యులకు పోగుల అశోక్, ఉడుగులరాజు, సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ని కలిసి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల సమస్య ల.పై వినతి పత్రం అందించి సమస్యలను కలెక్టర్ కి వివరించారు.ఈ విషయం పై తక్షణమే స్పందించి ఉప్పరపల్లిగ్రామాన్ని కళామ్స్ ఫౌండేషన్ సంఘ సభ్యులతో కలిసి పాఠశాలను సందర్శించారు.ఇక్కడ ఉన్న సమస్యల ను పరిశీలించివెంటనే అధికారుల కు ఆదేశాలను జారీ చేయడం జరిగింది.ఉద్దే శించిజిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి మాట్లాడుతూ..పాఠశాల భవనంత్వరగాపూర్తి చేయాలనీ పాఠశాల పరిసర ప్రాంతాలను ఎప్పుడూ పరి శుభ్రంగా ఉంచాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు.అదేవిధంగా ఈసమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చినందు కు కలామ్స్ ఫౌండేష న్ సభ్యులకు అభినందనలు తెలిపింది ఇలాగే ముందు ముందు మంచి మంచి కార్యక్రమాలలో పాల్గొనాలని ప్రోత్సహించారు.మండల నాయకులు, డీఈవో, ఎంఈఓ,ఎంఆర్ఓ,ఎంపీడీవో,గ్రామ ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కేసముద్రం మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా..

**- ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి**

**తొలి అక్షరం/కేసముద్రం,జూలై3:** కేసముద్రం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి, వరంగల్ రీజినల్ డిపో మేనేజర్ విజయ భాను, నూతనంగా భద్రాచలం, వేములవాడ, కొత్తగా బస్సు సర్వీసులను ప్రారంభించడం జరిగింది.మహబూబాబాద్ డిపో నుండి 2 కొత్త ఎక్స్ప్రెస్ సర్వీసులు వేములవాడ భద్రాచలం వయా,,కేసముద్రం నెక్కొండ బస్సు సర్వీసులను ప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ...మొదటి ఎక్స్ప్రెస్ బస్సు మహబూబాబాద్ నుండి వేములవాడకు వయా,,కేసముద్రం,నెక్కొండ, వరంగల్, కరీంనగర్ మీదుగా వెళ్తుందని అన్నారు.బస్సు సర్వీస్ లను ప్రయాణికులు ఆదరించి టీజీ ఆర్టీసీని అభివృద్ధి చెందేలా సహకరించుకోవాలని అన్నారు.అలాగే కేసముద్రం మండలం ఎంతో అభివృద్ధి చెందుతుందని అలాగే ఇంకా అభివృద్ధి చెందేలా బస్సు సర్వీసులను పునరుద్ధరించి బస్సు సౌకర్యం లేని గ్రామాలకు తిరిగి ప్రారంభించేలా అలాగే ప్రయాణ ప్రాంగణాన్ని ( బస్టాండ్) ప్రారంభించేలా మరమ్మత్తులు చేసి ప్రయాంగ ప్రాంగణాన్ని ప్రయాణికులకు అనుకూలంగా ఉండేలా అన్ని వసతులు సమకూర్చి ఇకనుండి బస్సులు బస్టాండ్ నుండి వచ్చి పోయేలా చర్యలు చేపడతామని అన్నారు.కేసముద్రం మండలం లోని రోడ్డు రవాణా సౌకర్యం కొరకు రోడ్ల విస్తరణ నాలుగు లైన్ల రోడ్ల విస్తరణ సెంటర్ లైటింగ్ తో అభివృద్ధి పనులు చేపడతామని అందుకు తగిన నిధులు మంజూరు అయ్యాయని త్వరలో పనులు ప్రారంభిస్తామని అన్నారు. అలాగే మండల కేంద్రంలో ప్రస్తుతం గౌట్ జూనియర్ కాలేజీ మాత్రమే ఉందని అందులోనే కొత్తగా డిగ్రీ కాలేజీ కొనసాగించేందుకు ప్రభుత్వం అనుమతులు వచ్చాయని తెలిపారు.రానున్న రోజులలో ఐటిఐ పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాలను అందుబాటులోకి వచ్చేలా కృషి చేస్తానని అన్నారు.కొత్తగా బస్సు సర్వీసుల సమయకాల పట్టిక: మహబూబాబాద్ నుండి వేములవాడకు ఉదయం 6:15 ని,,బయలుదేరి కేసముద్రం నుండి 7గంటలకు బయలుదేరి వేములవాడకు ఉదయం 11:30 ని,,లకు చేరుకుంటుంది తిరిగి వేములవాడ నుండి 12 గంటలకు బయలుదేరి హనుమకొండ నుండి కేసముద్రం సాయంత్రం 4:45 నిమిషాలకు చేరుకుని మహబూబాబాద్ 5:30 నిమిషాలకు కు చేరుకుంటుంది.వేములవాడ బస్సు టికెట్ ధరలు మహబూబాబాద్ నుండి వేములవాడకు 250 రూ.కేసముద్రం నుండి వేములవాడకు 230 రూ. నెక్కొండ నుండి వేములవాడకు 200 రూపాయలు రెండవ ఎక్స్ప్రెస్ సర్వీసు హనుమకొండ నుండి భద్రాచలం వయా,కేసముద్రం నెక్కొండ మీదుగా వెళ్ళను.సమయపట్టిక: హనుమకొండ నుండి భద్రాచలం కు ఉదయం 8 :15 నిమిషాలకు బయలుదేరి కేసముద్రంకు ఉదయం 9:40 నిమిషాలకు చేరుకొని అక్కడి నుండి మహబూబాబాద్ మీదుగా భద్రాచలం కు మధ్యాహ్నం 1:30 నిమిషాలకు చేరుకుంటుంది .తిరిగి మహబూబాబాద్ కు 2:00 గంటలకు బయలుదేరుతుంది.టికెట్ ధరలు హన్మకొండ నుండి భద్రాచలం 270 రూపాయలు నెక్కొండ నుండి భద్రాచలం 220 రూపాయలు కేసముద్రం నుండి భద్రాచలం 190 రూపాయలు గా టికెట్ ధరలు నిర్ణయించినారు.ఇట్టి సౌకర్యాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని ఆర్, ఎం, డి .విజయ భాను తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, దసురు నాయక్, బండారు వెంకన్న, రావుల మురళి, పోలేపల్లి వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ నాయకులు, డిపో మేనేజర్ ఎం .శివ ప్రసాద్ మరియు డిప్యూటీ ఆర్ఎం భాను కిరణ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్ ఏ ఎం ఎఫ్ పాపిరెడ్డి టి ఐ 2 ఈ ఎస్ చారి ఎం ఆర్ స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సీజన్ వ్యాధులపై వైద్య అధికారులు ప్రజలకు అవగాహణ కల్పించాలి: ఆర్ఎస్పి డిమాండ్

**తొలి అక్షరం/పర్వతగిరి,జూలై3:** వర్షాకాలంలో వచ్చే సీజన్ వ్యాధులపై గ్రామాలలో సదస్సులు ఏర్పాటుచేసి ప్రజలకు అవగాణ కల్పించవలసిన బాధ్యత వైద్య ఆరోగ్యశాఖ అధికారులపై ఉందని రివల్యూషనరీసోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వర్షాలు మొదలు కావడంతో ప్రజలు అనేక సీజన్ వ్యాధులకు గురై అవకాశం ఉంది.కాబట్టి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తక్షణమే గ్రామాల్లో సదస్సులు ఏర్పాటు చేసి ఎలాంటి వ్యాధులకు ప్రజలు గురికాకుండా చూడవలసిన బాధ్యత వైద్యాధికారులపై ఉందని ఆయన గుర్తు చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యులు సిబ్బంది సమయం పాలన పాటించకపోవడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్దకు




ప్రజలు వచ్చి నిరాశతో వెనుతిరిగి ప్రైవేటు హాస్పటలకు వెళ్లవలసిన పరిస్థితులకు ప్రభుత్వ.వైద్య అధికారులే ప్రధాన కారణమని ఆయన మండిపడ్డారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది ప్రైవేట్ హాస్పటల్ యజమాన్యాలతో కుమ్మక్కై ప్రభుత్వ ఆస్పత్రులకు సక్రమంగా విధులు నిర్వహించని డాక్టర్స్ పై జిల్లా వైద్యాధికారులు పర్యవేక్షణ చేయవలసిన అవసరముందని అన్నారు.ఇప్పటికైన జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ప్రభుత్వ ఆస్పత్రులకు సమయ పాలన పాటించని వైద్యాధికారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంక్షేమ సంఘం మండల కన్వీనర్ దొమ్మటి వీరస్వామి,ఆర్ఎస్పి నాయకులు రాపాక ప్రకాశం,దుబ్బారా సురేందర్,బానోతు పుణ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

---

# మన్యంవీరుడు అల్లూరి

**- నేడు అల్లూరి సీతారామరాజు జయంతి**





**తొలి అక్షరం/నెల్లికుదురు,జూలై3:** మన్యం వీరుడు,దొరల పాలనలో మన్యం ప్రజలు దోపిడీకి గురిఅవుతున్నతరుణంలో దొరల కు వ్యతిరేకంగా మన్యం ప్రజల క్షేమం కోసం ఉద్యమం జరుగుచున్న తరుణంలో అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అతని పాత్ర పై,నెల్లికుదురు మండలం శ్రీ రామగిరి గ్రామానికి చెందిన కవి రచయిత జానపద కళాకారుడు బొమ్మిడి వినోద రెడ్డి “తొలి అక్షరం”పాఠకుల కోసం ప్రత్యేక కథనం...అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య పోరాటంలో ఒక ప్రత్యేక అధ్యాయము అగ్గిపిడుగు మన్యం విప్లవ వీరుడు తెలుగుజాతి పౌరుషాన్ని ప్రపంచానికి చాటిన వీర కిశోరం మన అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని విప్లవ పదం వైపు నడిపించిన యోధుడు,భారతమాత దాస్య శృంకలాలను తెంచడానికి సాగిన సమరంలో ప్రాణ త్యాగం చేసిన అసమాన వీరుడు మన్యం ప్రజల మాన ప్రాణ రక్షణకు తెల్ల దొరలను ఎదిరించిన యువ కిశోరం సీతారామరాజు ఆమహావీరుడు సాగించిన సంగ్రామం గిరిజన జాతికే కాదు భారత దేశానికి ఆదర్శం రామరాజు 1897 జులై 4వ తేదీన విశాఖపట్నం జిల్లా పాండ్రంగి లో జన్మించారు.అయితే పెరిగింది మాత్రం పశ్చిమగోదావరి జిల్లా మొగుల్లులో తల్లి సూర్యనారాయణమ్మ తండ్రి వెంకటరామరాజు తొమ్మిదవ తరగతి వరకు చదివిన అల్లూరి సంస్కృతం జ్యోతిష్య శాస్త్రం విలువిద్య గుర్రపు స్వారీ లో ప్రావీణ్యం పొందారు.1917లో విశాఖపట్నం జిల్లా కృష్ణదేవి పేట ద్వారా మన్యంలోకి అడుగుపెట్టారు,మన్యం ప్రజల దీనస్థితి గతులను పరిశీలించి బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా విప్లవానికి సిద్ధం కావాలని మన్యం ప్రజలను పురిగొల్పారు రామరాజు ప్రధానా అనుచరుడు సేనానిగా గంటం దొర ఈయనది నడింపాలెం గ్రామం మన్యం వాసుల కష్టాలను కడతేర్చడానికి తెల్లదొరల దోపిడీలను ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాటం చేయాలని రాజు నిశ్చయించుకున్నాడు,వారికి తమ హక్కులను వివరించి వారిలో ధైర్యాన్ని పెంపొందించి అన్యాయాలను ఎదురించే విధంగా తయారు చేశారు. ప్రజలు ఆయన వద్దకు సలహాలకు వివాద పరిష్కారాలకు వచ్చేవారు.చుట్టుపక్కల 30,40 గ్రామాల ప్రజలకు సీతారామరాజు నాయకుడయ్యాడు. మన్యంలోని గిరిజనులను సమీకరించి వారిని దురాలవాట్లకు దూరం చేసి వారికి యుద్ధ విద్యలు గిరిల్లా యుద్ధ పద్ధతులు నేర్పించారు.అతని అనుచరుల్లో ముఖ్యులు గంట దొర మల్లుదొర కంకిపాటి పడాలు గంటన్న మిగిలిన అనుచరులతో బ్రిటిష్ అధికారులపై విప్లవానికి అల్లూరి తెరతీశారు. 1922 ఆగస్టు 22న చింతపల్లి పోలీస్ స్టేషన్ పై తొలిసారి దాడి చేశారు.23వ తేదీ తూర్పుగోదావరి జిల్లా రాజా ఒమ్మంగి పోలీస్ స్టేషన్ పై దాడి చేశారు. దాడి ద్వారా భారీగా ఆయుధాలను సేకరించుకొని విప్లవం ప్రారంభించారు.ఇక డి నుండి వరస గా పోలీస్ స్టేషన్ లపై దాడులు చేస్తూ బ్రిటిష్ అధికారులకు గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు.అల్లూరి సీతారామరాజు విప్లవాన్ని ఎలాగైనా ఆపివేయాలని నిర్ణయించుకున్న బ్రిటిష్ ప్రభుత్వం మన్యంలో ముమ్మర చర్యలు చేపట్టి చాలామంది సీత రామరాజు అనుచరులను చంపివేశారు బ్రిటిష్ వారు మన్యం ప్రజలను కాల్చుడు మొదలుపెట్టారు.ప్రజల కష్టాలను చూడలేని సీతారామరాజు ప్రాణ త్యాగానికి సిద్ధమయ్యారు 1924 మే 7వ తేదీ విశాఖపట్నం జిల్లా పంప గ్రామానికి సమీపాన బ్రిటిష్ వారు సంధి కోసం అని పిలిపిస్తే సీతారామరాజు బ్రిటిష్ వారికి స్వయంగా లొంగిపోయాడు.సీతారామరాజు పై రగిలిపోతున్న బ్రిటిష్ అధికారులు ఆయనను చింత చెట్టుకు కట్టి కాల్చి చంపారు.సీతారామరాజు మామూలు వ్యక్తి కాదు ఒక విప్లవ శక్తి విప్లవం మరణించదు వీరుడు మరణించడు మరణించిన ఒక వీరుని కంఠం వేయి గొంతుకల విప్లవ శంఖం విప్లవం వర్థిల్లాలి.వందేమాతరం వందేమాతరం వందేమాతరం,అంటూ తన విప్లవ ప్రస్తాన్నని ముగింపుకు తెరపడింది.

---

# అధికారులు అందరికీ అందుబాటులో ఉండాలి

**- ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ రామచందర్ నాయక్**




**తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై3:** అధికారులు అందరికీ అందుబాటులో ఉండాలని డోర్నకల్ ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ రామచందర్ నాయక్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ టేకుల సుశీల యాదగిరి రెడ్డి అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డోర్నకల్ ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ రామచందర్ నాయక్ హాజరై మాట్లాడారు.అధికారులు అనునిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలని ఆయన పేర్కొన్నారు.అనంతరం సమావేశంలో పలు గ్రామాలకు చెందిన ఎంపిటిసి సభ్యులు తమ గ్రామాలలో మిషన్ భగీరథ నీరు రావట్లేదని సభ దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే మిషన్ భగీరథ నీరు వచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. పలు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నా భోజనం పథకాన్ని అధికారులు పరిశీలించాలని స్థానిక తాసిల్దార్ నాగరాజు,ఎంపీడీవో శ్రీను ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీ పథకాల అమలు దిశగా ప్రభుత్వం పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పలువురు ఎంపీటీసీ సభ్యులకు ఘనం సత్కారం చేశారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ దేవేందర్,పిఏసిఎస్ చైర్మన్ పేట రాము గౌడ్,తాసిల్దార్ నాగరాజు,ఎంపీడీవో శ్రీను,పిఏసిఎస్ వైస్ చైర్మన్ సంజీవరెడ్డి,వివిధ గ్రామాల ఎంపిటీసీ సభ్యులు,అనిల్,మధు రెడ్డి,నాయకి, అనురాధ, అధికా రులు మరిపెడ సిటీతో శిరీష,ఏయ్ పాండు,ఫస్ట్ వైద్యశాల డాక్టర్ సౌమ్య, వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



---

# పదవి విరమణ పదవికే ప్రజాసేవకు కాదు

**- ప్రజాసేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నాం - ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి**





**తొలి అక్షరం/పాపన్నపేట,జూలై3:** పాపన్నపేట మండలంలో గడచిన ఐదేళ్లుగా ప్రజాసేవలో ఉండటం అదృష్టంగా భావిస్తున్నట్లు పాపన్నపేట మండల ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిషత్ ఎంపీడీవో కార్యాల యంలో వీరి పదవీకాలం ముగియడంతో ఎంపీపీ ఎంపిటీసీ ల ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేయగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అభివృద్ధి పరంగా పలు కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం పట్ల తమ అనుభవాన్ని పలువురు ఎంపీటీసీలు గుర్తు చేసుకున్నారు. నిరంతరం ప్రజాసేవలో ఉండటం సంతృప్తి నిచ్చిందన్నారు.అనంతరం వారిని కార్యాలయం, సిబ్బంది, మండలంలోని గ్రామాల మాజీ సర్పంచులు, కార్యదర్శులు, పలువురు నాయకులు పూల మాలలు వేసి సాల్వాతో సత్కరించ్చి గడిచిన ఐదు సంవత్సరాలు వారు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ కొనియా డారు. తహసీల్దార్ లక్ష్మణ్ బాబు,ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, ఎంపీవో లక్ష్మీకాంత్ రెడ్డి,వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి,ఎంపీటీసీ ల ఫోరమ్ అధ్యక్షుడు వడ్ల కుబేరుడు, కోఆప్షన్ గౌస్, ఎంపీటీసీ లు అకుల శ్రీనివాస్,రమేష్ గౌడ్,వసంత, శ్రీనివాస్ రెడ్డి,మౌనిక రాజు,నీరుడి జ్యోతి, సాయిలు, నాగమణి,ఏడుపాయల ఆలయ చైర్మన్ బాలాగౌడ్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,నాయకులు డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంతప్పలు పాల్గొన్నారు.

---

## పర్వతగిరిలో ఎంపిటిసిలకు పదవీ విరమణ... ఆత్మీయ విడుకోలు




**తొలి అక్షరం/పర్వతగిరి,జూలై3:** పర్వతగిరి మండల పరిషత్ కార్యాయంలో జరిగిన ఎంపిటిసి ల పదవీ విరమణ ఆత్మీయ వీడుకోలు సందర్భంగా వివిధ గ్రామాలా ఎంపిటిసి లు అందరికి సాల్వతో సన్మానం చేసి వీడుకోలు తేలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ అధికారులు, సిబ్బంది, ఎంపిపి, జడ్పీటిసి, వైస్యంపిపి, రైతు బంధు అధ్యక్షులు మనోజ్ గౌడ్,జిల్లా కో ఆప్టెడ్ సభ్యులు మహమ్మద్, సర్వరు, ప్రజాప్రతినిధులు,అభిమానులు తుడితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల ఈవోగా కృష్ణ ప్రసాద్



**తొలి అక్షరం/పాపన్నపేట,జూలై3:** పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గామాత ఆలయ ఇవో గా కృష్ణ ప్రసాద్ నియామకమయ్యారు. ఈ మేరకు ఆయన బుధవారం ఏడుపాయల దేవాదాయ శాఖ కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ ఇంచార్జీ ఈవో గా పని చేసిన వినోద్ రెడ్డిని వేముల వాడ ఏసీగా నియమించడంతో ఆయనస్థానంలో కృష్ణ ప్రసాద్ను నియమిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు.

## చిన్నారి కావ్య శ్రీని ఆశీర్వదించిన చిలువేరు సమ్మయ్య గౌడ్



**తొలి అక్షరం/కేసముద్రం,జూలై3:**కేసముద్రం మండల కేంద్రం లోని హరిహర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో కేసముద్రం విలేజ్ మాజీ సర్పంచ్ గుతుప మణి రమేష్ ల కుమార్తె కావ్య శ్రీ నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారికి నూతన వస్త్రాలు బహుకరించి సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు ఆ దేవుడి ఆశీస్సులు ఎల్లవేళలా తనకు ఉండాలని సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మ య్య గౌడ్ ఆశీర్వదించారు. దామర కొండ ప్రవీణ్, జాటోత్ హరీష్ నాయక్, కత్తెర శాల శ్రీను, ఫౌండేషన్ గౌరవ సలహా దారులు సామల నరసయ్య,గండి వీరేందర్, పిన్ని రాము, గాజుల రవి, మిట్ట గడుపుల జలంధర్‌లు పాల్గొన్నారు.

## బంగారం షాపులో దొంగతనానికి పాల్పడిన మహిళలను అరెస్టు చేసిన పోలీసులు

**తొలి అక్షరం/పాలకుర్తి, జూలై 3:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో బంగారం షాపులో దొంగతనానికి పాల్పడిన మహిళలను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని రజనీకర్ జువెలరీ వర్క్స్ బాపూజీ జువెలరీ షాపులో బంగారం ఆభరణాలు కొనుగోలు చేయడానికి వచ్చిన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలానికి చెందిన భూక్య ,బుజ్జి, భూక్య కైలా, గుగులోతు వీర, భూక్య అమ్ములను బంగారు షాపులో రెండు జతల కాళ్ల పట్టీలు నాలుగు చేతి బ్రాస్లెట్ దొంగిలించారని సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు .ఈ మేరకు బంగారం షాపు యజమానులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీసీ కెమెరాలు ఆధారంగా మహబూబా జిల్లా నర్సింహులపేట మండలంలో మహిళలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. దొంగతనం జరిగిన 24 గంటలు తిరగకముందే చేదించిన పాలకుర్తి పోలీసులను అభినందించారు.






# అగ్రస్థానంలో హార్దిక్ పాండ్యా.. దూసుకొచ్చిన బుమ్రా!

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో దుమ్మురేపాడు. టీ20 ప్రపంచకప్ 2024 విజయంతో ఆల్‌రౌండర్ల జాబితాలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు.టీ20 ప్రపంచకప్ అనంతరం ఐసీసీ తాజాగా టీ20 ర్యాంకింగ్స్ విడుదల చేయగా.. రెండు స్థానాలు మెరుగుపరుచుకున్న హార్దిక్ పాండ్యా.. శ్రీలంక ఆల్‌రౌండర్ వానిందు హసరంగాతో కలిసి టాప్ ర్యాంక్‌లో నిలిచాడు.ఈ ఇద్దరూ 222 రేటింగ్ పాయింట్స్‌తో టాప్ ప్లేస్‌లో కొనసాగుతున్నారు. ఈ టీ20 ప్రపంచకప్‌లో మొత్తం 8 మ్యాచ్‌లు ఆడిన హార్దిక్ పాండ్యా 11 వికెట్లు తీయడంతో పాటు 144 పరుగులు చేశాడు. సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్లో మూడు వికెట్లు తీసి భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ ప్రదర్శనతోనే హార్దిక్ పాండ్యా ఆల్‌రౌండర్ల జాబితాలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు.మార్కస్ స్టోయినీస్, సికిందర్ రాజా, షకీబ్ అల్ హసన్ టాప్-5లో కొనసాగుతున్నారు. మరే భారత ఆల్‌రౌండర్ కూడా టాప్-10లో చోటు దక్కించుకోలేకపోయారు. బౌలింగ్ విభాగంలో అక్షర్ పటేల్ ఒక స్థానాన్ని మెరుగుపరుచుకొని ఏడో స్థానంలో నిలవగా.. కుల్దీప్ యాదవ్ మూడు స్థానాలు మెరుగుపరుచుకొని 9వ ర్యాంక్ అందుకున్నాడు.ఈ టోర్నీలో 17 వికెట్లు తీసిన జస్‌ప్రీత్ బుమ్రా 12 స్థానాలను మెరుగుపరుచుకొని 12వ స్థానంలో నిలిచాడు. వరల్డ్ బెస్ట్ పేసర్ అయిన బుమ్రా గతేడాదిగా టీ20లకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. బ్యాటింగ్ విభాగంలో సూర్యకుమార్ యాదవ్ తన రెండో ర్యాంక్‌ను నిలబెట్టుకోగా.. యశస్వి జైస్వాల్ ఏడో స్థానంలో కొనసాగుతున్నాడు. సెమీఫైనల్, ఫైనల్లో సూర్య విఫలమవడంతో అగ్రస్థానాన్ని కోల్పోయాడు. ట్రావిస్ హెడ్ టాప్ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు.ఇటీవల ఐసీసీ ప్రకటించిన టోర్నీ ఆఫ్ ది టీమ్‌లో భారత్ నుంచి ఆరుగురు ఆటగాళ్లు చోటు దక్కించుకున్న విషయం తెలిసిందే. సూర్యకుమార్ యాదవ్, రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ ఐసీసీ టోర్నీ ఆఫ్ ది టీమ్‌లో చోటు దక్కించుకున్నారు.



# అతని వల్లే టీమిండియా ప్రపంచకప్ గెలిచింది: పాక్ మాజీ క్రికెటర్

హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ కారణంగానే టీమిండియా టీ20 ప్రపంచకప్ 2024లో విజేతగా నిలిచిందని పాకిస్థాన్ మాజీ క్రికెటర్ రషీద్ లతీఫ్ అన్నాడు. అతను లేకుండా విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలతో టీమిండియాకు ప్రపంచకప్ గెలిచేది కాదని అభిప్రాయపడ్డాడు.సౌతాఫ్రికాతో ఉత్కంఠగా సాగిన ఫైనల్లో టీమిండియా 7 పరుగుల తేడాతో విజయం సాధించి రెండో సారి టీ20 ప్రపంచకప్‌ను ముద్దాడింది.ఈ క్రమంలో టీమిండియా విజయాన్ని కొనియాడిన రషీద్ లతీఫ్.. పాకిస్థాన్ ఆటగాళ్లను మందలించాడు. టీమిండియా విజయాన్ని చూసి పాకిస్థాన్ జట్టు నేర్చుకోవాల్సింది ఎంతో ఉందన్నాడు. ముఖ్యంగా పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజామ్, మహమ్మద్ రిజ్వాన్‌లు తమ బ్యాటింగ్ అప్రోచ్‌ను మార్చుకోవాలని సూచించాడు.రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు కూడా తమ బ్యాటింగ్ అప్రోచ్ మార్చుకున్నారని గుర్తు చేశాడు. 'టీ20 క్రికెట్‌లో రోహిత్, కోహ్లీలే తమ బ్యాటింగ్ అప్రోచ్‌ను మార్చుకొని సక్సెస్ సాధించారు. మరీ బాబర్ ఆజామ్ ఎందుకు మార్చుకోవడం లేదు? రోహిత్ శర్మ ఆటనే ఉదాహరణగా తీసుకుందాం. 50 ఓవర్ల ఫార్మాట్‌లో అతను ఎలా ఆడుతున్నాడో చూడవచ్చు.



# ఐకెపి వివో ఏల మండల కమిటీ ఎన్నిక

**తొలి అక్షరం/కేసముద్రం,జూలై3:** కేసముద్రం మండల కేంద్రంలోని సాధికారత మండల సమైక్య ఆఫీసులో ఐకెపి వివో ఏ లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా భూక్య నెహ్రూ నాయక్,కార్యదర్శి రేసు రాధా,కోశాధికారిగా దొడ్డ అనసూయ,ఉపాధ్యక్షులుగా బానోత్ రమేష్ నాయక్, సహాయ కార్యదర్శిగా సునీత,నాలం వెంకటేశ్వర్లు,ఎడ్ల రవి,లావణ్య,సుహాసిని లను ముఖ్య సలహాదారుడుగా వత్సాల సాంబయ్య ను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షుడు భూక్య నెహ్రూ నాయక్ మాట్లాడుతూ... తన ఎన్నికకు సహకరించినటువంటి ప్రతి ఒక్క వివోఏ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.వివోఏ లా సమస్య పట్ల ముందంజలో ఉండి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. అంతేకాకుండా గత 18,19 సంవత్సరాలుగా గ్రామస్థాయిలో పేద నిరుపేద మధ్యతరగతి మహిళలను గుర్తించి సమావేశపరిచి సంఘాలు గా ఏర్పాటు చేసి సమావే సమావేశాలు నిర్వహించి పొదుపులు నెల నెల క్రమం తప్పకుండా నిర్వహణ అనంతరం అర్హత కలిగిన ప్రతి సంఘాలకు బ్యాంక్ లింకేజీ శ్రీనిధి వివో అప్పు అక్కడ సీసీఎల్ లోన్స్ వివో ఏలు ఇప్పిస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకాన్ని గ్రామస్థాయిలో వివో ఏ లు మహిళా





సంఘాలకు చేరవేయడంలో ముఖ్య భూమిక పోషిస్తున్న వివోఏలకు చాలి,చాలని వేతనాలతో కుటుంబాన్ని సాకుతున్నామని అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది అంతే కాకుండా ప్రజా ప్రభుత్వం లో ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని వివోఏలు ముందంజలో ఉండి విజయవంతం చేస్తామని అన్నారు.ఈ సమావేశంలో పూర్తి కమిటీని ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా బి.రమేష్ నాయక్ కోశాధికారిగా డి.అనసూర్య సహాయ కార్యదర్శులుగా సునీత నాలం వెంకటేశ్వర్లు లావణ్య సుహాసిని ఎడ్ల రవి ఎన్నుకున్నారు.ముఖ్య సలహాదారులుగా వాత్సాల సాంబయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అయినది.ఈ కార్యక్రమంలో ఎస్.కె భాషా మియా,సునీత,పద్మ, రామ్మూర్తి, స్వర్ణలత,శ్రీలత,సుశీల,నిర్మల,శిరీష, సుహాసిని, సంధ్య, సుధాకర్, లావణ్య,రజిత,శిరీష, మహబూబా,శ్రీ కన్య,కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఓటమితో రాత్రంతా ఏడ్చాను: గౌతమ్ గంభీర్

వన్డే ప్రపంచకప్ 1992లో భారత్ లీగ్ స్టేజ్‌లోనే ఇంటి ముఖం పట్టడంతో తాను తీవ్రంగా ఏడ్చానని టీమిండియా మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్ అన్నాడు. ఆ టోర్నీలో ఆస్ట్రేలియాతో జరిగిన ఆ మ్యాచ్‌లో భారత్ ఒక్క పరుగు తేడాతో ఓటమిపాలైందని గుర్తు చేసుకున్నాడు.ఆ సమయంలో తన వయసు 11 ఏళ్లు మాత్రమేనని, ఆ ఓటమిని తట్టుకోలేక రాత్రంత ఏడ్చానని తెలిపాడు.ఆ క్షణమే టీమిండియాకు ప్రపంచకప్ అందించాలని నిర్ణయించుకున్నానని చెప్పాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో గంభీర్ ఈ విషయాన్ని వెల్లడించాడు. 'ఒక మ్యాచ్‌లో భారత్ పరాజయం చూసిన తర్వాత ప్రపంచకప్ గెలవాలనే బలమైన కోరిక నాకు కలిగింది. బ్రిస్బేన్ వేదికగా 1992 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఒక్క పరుగు తేడాతో ఓటమిపాలైంది.ఆ రోజు రాత్రంతా ఏడ్చాను. అంతకుముందు కానీ.. ఆ తర్వాత కానీ అంతగా ఏడ్చిన సందర్భాలు లేవు. ఆ రోజు మాత్రం అలా ఎందుకు ఏడ్చానో కూడా నాకు తెలియదు. అప్పుడు నా వయసు 11 ఏళ్లు మాత్రమే. ఆ క్షణమే భారత్ కోసం ప్రపంచకప్ గెలవాలని బలంగా నిశ్చయించుకున్నా. ఆ నా కల 2011లో తీరింది. 32 ఏళ్ల కిందట జరిగిన ఆ మ్యాచ్‌లో చివరి ఓవర్‌లో వెంకటపతి రాజు రనౌటయ్యాడు.ఆ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం వేకువజామునే జరిగింది. నేను పొద్దున ఐదు గంటలకు నిద్రలేచి ఆ మ్యాచ్ చూశాను.'అని గంభీర్ చెప్పుకొచ్చాడు. ఆ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా 9 వికెట్లకు 237 పరుగులు చేసింది. వర్షం కారణంగా భారత్ లక్ష్యాన్ని డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన 47 ఓవర్లలో 235 పరుగులకు కుదించారు. భారత్ సరిగ్గా 234 పరుగులు చేసి ఓటమిపాలైంది.గంభీర్ తన కెరీర్‌లో రెండు ప్రపంచకప్‌లు సాధించాడు. మహేంద్ర సింగ్ ధోనీ సారథ్యంలో టీమిండియా గెలిచిన 2007 టీ20



ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్‌ల్లో గంభీర్ సభ్యుడిగా ఉన్నాడు. ఈ రెండు టోర్నీల ఫైనల్లో గంభీర్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ముంబై వేదికగా జరిగిన 2011 వన్డే ప్రపంచకప్‌లో తీవ్ర ఒత్తిడిలో 97 పరుగులతో రాణించి భారత జట్టు విజయానికి బాటలు వేసాడు. 2007 టీ20 ప్రపంచకప్ ఫైనల్లో హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు.ఈ రెండు ప్రపంచకప్‌ల తర్వాత టీమిండియా.. రోహిత్ శర్మ సారథ్యంలో తాజాగా మరో టైటిల్‌ను ముద్దాడింది. టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్లో సౌతాఫ్రికాను ఓడించి విశ్వవిజేతగా నిలిచింది. టీమిండియా హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ పదవి కాలం ముగియడంతో తదుపరి హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ ఎంపికైనట్లు తెలుస్తోంది. శ్రీలంక పర్యటనకు ముందు కొత్త కోచ్ పేరును ప్రకటిస్తామని బీసీసీఐ సెక్రటరీ జైషా ఇప్పటికే వెల్లడించాడు.

# సీఎస్‌కే సారథికి జాక్‌పాట్.. టీమిండియాలో బిగ్ ట్విస్ట్!



చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌కు భారత జట్టు తరపున ఆడే అవకాశాలు ఎక్కువగా రాలేదు. కొన్ని సిరీస్‌లకు ఎంపికైనా తుది జట్టులో అవకాశం దక్కలేదు.అవకాశం ఇచ్చినా తర్వాతి సిరీస్‌ల్లో రుతురాజ్ గైక్వాడ్‌ను జట్టులో కొనసాగించలేదు. గత మూడేళ్లుగా ఐపీఎల్‌లో నిలకడగా రాణిస్తున్నా... రుతురాజ్ గైక్వాడ్‌ను భారత సెలెక్టర్లు పెద్దగా పట్టించుకోలేదు.టాపార్డర్ బ్యాటర్ కావడంతో అతనికి అవకాశాలు దక్కలేదు. టీ20 ప్రపంచకప్ విజయానంతరం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. దాంతో వారి స్థానాలను భర్తీ చేసే అవకాశం రుతురాజ్ గైక్వాడ్ దక్కుతుందా? అనే చర్చ తెరపైకి వచ్చింది.ప్రకృతి ఆదేశించింది..ఈ క్రమంలోనే జింబాబ్వే పర్యటనకు ఎంపిక చేసిన జట్టులో రుతురాజ్ గైక్వాడ్‌కు చోటు దక్కింది. కానీ తుది జట్టులో ఆడుతాడా? అంటే ఖచ్చితంగా చెప్పలేని పరిస్థితి. ఎందుకంటే అతనితో పాటు యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మలు ఈ జట్టుకు ఎంపికయ్యారు. దాంతో రుతురాజ్ గైక్వాడ్ బెంచ్‌కే పరిమితమవుతాడని అంతా అనుకున్నారు. కానీ ప్రకృతి రుతురాజ్ గైక్వాడ్‌ను ఆడించే పరిస్థితి తీసుకొచ్చింది.టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టు అక్కడి వాతావరణ పరిస్థితుల కారణంగా ఇంకా స్వదేశానికి రాలేదు. దాంతో ఈ జట్టులో భాగంగా ఉన్న శివమ్ దూబే, యశస్వి జైస్వాల్, సంజూ శాంసన్‌లు.. జింబాబ్వే పర్యటనలోని తొలి రెండు టీ20లకు దూరమయ్యారు. వారి స్థానాల్లో సాయి సుదర్శన్, జితేశ్ శర్మ, హర్షిత్ రాణాను బీసీసీఐ ఎంపిక చేసింది.తుది జట్టులో చోటు ఖాయం..ఈ అనూహ్య మార్పుతో రుతురాజ్ గైక్వాడ్‌కు మార్గం సుగమమైంది. జైస్వాల్ గైర్హాజరీ నేపథ్యంలో శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మలతో పాటు రుతురాజ్ గైక్వాడ్ టాపార్డర్ బ్యాటర్లుగా తుది జట్టులో ఆడనున్నారు. నాలుగో స్థానంలో రియాన్ పరాగ్, ఐదు, ఆరో స్థానాల్లో రింకూ సింగ్, ధ్రువ్ జురెల్ బరిలోకి దిగనున్నారు.స్పిన్ ఆల్‌రౌండర్‌గా వాషింగ్టన్ సుందర్, మణికట్టు స్పిన్నర్‌గా రవిబిష్ణోయ్ ఆడనున్నారు. పేసర్లుగా ముఖేష్ కుమార్, ఖలీల్ అహ్మద్, ఆవేశ్ ఖాన్‌లు బరిలోకి దిగనున్నారు.చెలరేగితే తిరుగుండదు..యశస్వి జైస్వాల్ జట్టులోకి వచ్చే వరకు రుతురాజ్ గైక్వాడ్‌కు పోటీనే లేదు. అతను ఈ రెండు మ్యాచ్‌ల్లో సత్తా చాటితే సిరీస్ మొత్తం కొనసాగనున్నాడు. ఈ సిరీస్‌లో అసాధారణ ప్రదర్శన కనబర్చితే జట్టుతో తన స్థానాన్ని శాశ్వతం చేసుకోనున్నాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా జట్టుకు దూరమైన నేపథ్యంలో బీసీసీఐ టీ20లకు ప్రత్యేకమైన టీమ్‌ను రెడీ చేయాలనుకుంటుంది.

# రోహిత్ వారసుడు అతనే.. కానీ ఆ ముగ్గురితో పోటీ!

టీ20 ప్రపంచకప్ 2024 విజయంతో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా టీ20లకు గుడ్‌బై చెప్పారు. వారి స్థానాల్లో సత్తా చాటేందుకు కుర్రాళ్లు సిద్ధంగా ఉన్నా..జట్టును నడిపించే సారథి ఎవరా? అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. వాస్తవానికి టీ20 ప్రపంచకప్ 2022 ముగిసిన వెంటనే టీ20 సారథ్య బాధ్యతలను స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాకు అప్పగించారు.రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియా వన్డే ప్రపంచకప్‌కు సిద్ధమవ్వగా.. హార్దిక్ సారథ్యంలోని యంగ్ టీ20 టీ20 సిరీస్‌లు ఆడింది. కానీ వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్లో టీమిండియా ఓటమితో ఈ ప్రణాళిక అంతా తారుమారైంది. మరోవైపు హార్దిక్ పాండ్యా చీల మండ గాయంతో జట్టుకు దూరమయ్యాడు.తదుపరి కెప్టెన్ ఎవరంటే..?వన్డే ప్రపంచకప్ ముగిసిన వెంటనే టీ20 ప్రపంచకప్‌కు సన్నదమైన టీమిండియా.. హార్దిక్ పాండ్యా గైర్హాజరీతో రోహిత్ శర్మనే సారథిగా కొనసాగించింది. మరోవైపు హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ సమస్యలతో పాటు పేలవ ఫామ్‌తో టీ20 ప్రపంచకప్ ఆడటమే అనుమానంగా మారింది. కానీ అతను అన్నీ ప్రతికూలతలను ధాటి జట్టులోకి వచ్చాడు. బ్యాట్‌తో పాటు బంతితో అసాధారణ ప్రద్శన కనబర్చి జట్టు విజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు.ఈ ప్రదర్శనతో హార్దిక్ పాండ్యా.. రోహిత్ వారసత్వాన్ని అందుకునేందుకు ముందు వరుసలో ఉన్నాడు. బీసీసీఐ సెక్రటరీ జై షా సైతం హార్దిక్ పాండ్యానే తమ తదుపరి కెప్టెన్ అనే సంకేతాలు కూడా ఇచ్చాడు. అయితే హార్దిక్ పాండ్యాకు పోటీగా ముగ్గురు ఆటగాళ్లు టీమిండియా కెప్టెన్సీ రేసులో ఉన్నారు.



## మనం ఓజీ అంటే జనం క్యాజీ అంటారు.. సినిమాలపై పవన్ కీలక వ్యాఖ్యలు



తన సినిమాలు గురించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన ఉప్పాడలో ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ఉండగా సభకు హాజరైన పవన్ అభిమానులు ఓజీ ఓజీ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేయడం మొదలు పెట్టారు దీంతో పవన్ స్పందిస్తూ ఓజీ ఆ, అసలు సినిమాలు చేసే టైమ్ ఉందంటారా?అని ప్రశ్నించారు. ఎలాగో మాట ఇచ్చాను కాబట్టి ముందు ఒక మూడు నెలలు, మీరు ఒక్కరోడ్డు గుంతలు కూడా పూడ్చలేదని నన్ను తిట్టకూడదు కాబట్టి కనీసం గ్రామాల్లో కొత్త రోడ్ల కంటే ముందు పాత రోడ్లకే ఉన్న గుంతలు పూడ్చి, మళ్ళీ మీరు నన్ను తిట్టగూడదు కదా అని అన్నారు.నాకు సినిమాలు చేసే టైమ్ ఉంటుందా.? అందుకే క్షమించాలని నిర్మాతలను కోరా. 3 నెలల తర్వాత కుదిరినప్పుడు 2-3 రోజులు సినిమాలు చేస్తా, మనం అంటే.. ప్రజలు క్యాజీ అంటారు. మూడు నెలలపాటు షూటింగ్‌కు దూరంగా ఉంటా, కుదిరినప్పుడు మూడు రోజులు షూటింగ్‌కు వస్తా అని ఆయన అన్నారు. నిర్మాతలను క్షమాపణలు కోరుతా, నిర్మాతలు ఆమేరకు అడ్జస్ట్ చేసుకోవాలి అని అంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కాబట్టి వ్యాఖ్యలు బట్టి చూస్తే సెప్టెంబర్ కి ఓజీ రావడం కష్టమే.

## ప్రభాస్‌తో నటించే ఛాన్స్ మిస్ చేసుకున్న బాలీవుడ్ బ్యూటీ

ప్రభాస్ స్టైలిష్ చిత్రాల్లో ఒకటైన సాహో చిత్రానికి సుజీత్ దర్శకత్వం వహించారు. శ్రద్ధా కపూర్ హీరోయిన్ గా నటించిన ఈ చిత్రం తెలుగు తెరకు పరిచయమైంది.అయితే శ్రద్ధా మేకర్స్ ఫస్ట్ ఛాయిస్ కాదని మీకు తెలుసా? ఈ సినిమాలో కత్రినా కైఫ్ తప్ప మరెవరూ నటించాల్సి ఉన్నా చివరి నిమిషంలో ఆమె వెనక్కి తగ్గింది. వివరాల్లోకి వెళితే.. మేకర్స్ మొదట కత్రినాను సంప్రదించగా, ఆమె ఈ చిత్రంపై ఆసక్తి చూపించింది. కానీ సల్మాన్ ఖాన్ 'భారత్'లో నటించే అవకాశం రావడంతో డేట్స్ ప్రాబ్లమ్ కారణంగా సాహో ఛాన్స్ వదులుకుంది. ఈ స్టార్ హీరోయిన్ ఆ సినిమా నుంచి తప్పుకుంది.సాహోలో ప్రభాస్, శ్రద్ధా సాలిడ్ కెమిస్ట్రీని పంచుకున్నారని, వీరిద్దరి జోడీ చాలా మందికి నచ్చిందని తెలిపింది.ఇక కల్కి 2898లో సాలిడ్ యాక్షన్ అవతారంలో ప్రభాస్ ను చూసి ఆయన అభిమానులు థ్రిల్ అవుతున్నారు. బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించిన ఈ చిత్రం వీక్ డేస్ లో కూడా మంచి బిజినెస్ చేస్తోంది. ప్రభాస్ త్వరలోనే సీత రామ ఫేమ్ హను రాఘవపూడితో ఓ సినిమా చేయబోతున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ సినిమాలో ప్రభాస్ రెండు లుక్స్ లో కనిపించనున్నాడని తెలిసింది. పీరియాడిక్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రం గత కాలాన్ని చూపించనుంది. యాక్షన్, రొమాన్స్ మేళవింపుతో సాగే ఈ సినిమాలో రొమాన్స్ పోర్షన్స్ కోసం ప్రభాస్ యంగ్ లుక్ లో కనిపించనున్నాడు.ఈ సినిమా తర్వాతి భాగాల్లో కూడా రగ్డ్ అవతారంలో కనిపించనున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సీతారామ్ హిట్ మ్యూజిక్ అందించిన విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు.









## హైదరాబాద్‌ను చుట్టేసిన నభా నటేశ్.. కృతి సనన్ స్టైలిష్ డ్రెస్సు!

తాను నటించిన 'డార్లింగ్' సినిమా ఈ నెల 19న విడుదలకానున్న సందర్భంగా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో సందడి చేసింది నభా నటేశ్. ప్రమోషన్స్‌లో భాగంగా..చార్మినార్, ప్రసాద్ ఐమ్యాక్స్ తదితర చోట్ల దిగిన ఫొటోలను షేర్ చేసింది.కృతి సనన్ స్టైలిష్ డ్రెస్సులో ఫొటోషూట్‌లో పాల్గొంది.మిర్నా మేనన్ తన స్టిల్ షేర్ చేస్తూ 'గుడ్ వైబ్స్' అని క్యాప్షన్ పెట్టింది. ఇలా మరికొందరు సినీ తారలు పంచుకున్న పిక్స్‌పై ఓ లుక్కేయండి..కృతి సనన్

## టీనేజ్‌లోనే మాకు పరిచయం.. అందుకే మా రిలేషన్ స్పెషల్!

బాలీవుడ్ భామ టబు తెలుగువారికి సుపరిచితమే. టాలీవుడ్‌లో మెగాస్టార్ అందరివాడు చిత్రంలో మెరిసింది. అంతకుముందే విక్టరీ వెంకటేశ్, నాగార్జున సరసన నటించింది.ప్రస్తుతం బాలీవుడ్‌లో బిజీగా ఉన్న ముద్దుగమ్మ ఇటీవల క్రూ సినిమాతో ప్రేక్షకులను అలరించింది. ప్రస్తుతం అజయ్ దేవగన్‌తో కలిసి ఆరోన్ మే కహాన్ దమ్ థా చిత్రంలో నటిస్తోంది. త్వరలోనే ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన ముద్దుగుమ్మ అజయ్ దేవగణ్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ గురించి మాట్లాడింది.టబు మాట్లాడుతూ..'అజయ్ దేవగన్‌ని తాను చాలా గౌరవిస్తా. నాకు ఏదైనా చిత్రనిర్మాతతో సమస్యలు వచ్చినప్పుడల్లా నా తరపున మాట్లాడడానికి అజయ్‌ను పిలుస్తాను. అతను నాతో పూర్తిగా స్వతంత్రంగా ఉంటాడు. అంతే కాదు నాతో పనిచేయడానకి కూడా ఎప్పుడు సిద్ధంగా ఉంటాడు. అజయ్ నా నిర్ణయాలలో ఎలాంటి జోక్యం చేసుకోడు. ఒకరిని ప్రభావితం చేయడానికి ఎప్పుడూ ప్రయత్నించడు. ఎందుకంటే అతను ప్రతి ఒక్కరినీ గౌరవిస్తాడు' అని తెలిపింది.అంతే కాకుండా అజయ్ తన సోదరుడికి చిన్ననాటి స్నేహితుడని.. టీనేజ్ నుంచే తాము ఒకరికొకరు తెలుసని టబు తెలిపింది. మేమిద్దరం కలిసి పెరిగామని.. అతను సినిమాల ద్వారా నాకు పరిచయం కాలేదని పేర్కొంది. ఇతర సహనటుల కంటే.. ఆయనతో ఉన్న రిలేషన్ వేరని



ఆమె అన్నారు. ఆయనకు పెళ్లయినప్పటికీ మా మధ్య రిలేషన్‌లో ఎలాంటి మార్పులేదని తెలిపింది. ఆయనకు సినిమా అంటే మక్కువ అని.. దర్శకుడు కావాలని కోరుకున్నట్లు ఆమె వివరించింది.




## లేడీ గెటప్‌లో విశ్వక్ సేన్.. మెస్మరైజింగ్ ఐ లుక్ రిలీజ్

ఇది నిజంగా సర్ ప్రైజింగ్, డేరింగ్ స్టెప్. ఈ జనరేషన్ హీరోలెవరూ లేడీ క్యారెక్టర్ చేయడానికి సాహసం చేయరు. అయితే, డిఫరెంట్ జానర్‌ల చిత్రాలను చేస్తున్న మాస్ కా దాస్ విశ్వక్ సేన్, షైన్ స్క్రీన్స్ సాహు గారపాటి నిర్మిస్తున్న తన లేటెస్ట్ మూవీ 'లైలా' లో మ్యాన్ అండ్ విమన్ గా కనిపించనున్నారు.